క్లుప్తంగా

పెద్దపేటలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు


వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీరామ్‌కుమార్

యాడికి: మండలంలోని పెద్దపేట గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీరామ్‌కుమార్ 60 మందికి వైద్య పరీక్షలు చేశారు. 104 వాహనం సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించండి

యల్లనూరు: మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఎంపీడీఓ వీరరాజు తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పండ్ల మొక్కల రైతులు మొక్కలకు తగినన్ని నీరు పోసి బతికించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీఓ షబ్బీర్ బాషాను ఆదేశించారు. ఈసీ బబ్లు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అనుమతి లేని పురుగు మందులు విక్రయించొద్దు


రికార్డులను పరిశీలిస్తున్న చెంగల్రాయుడు

గుంతకల్లు రూరల్: రికార్డుల్లో లేని, కంపెనీల అనుమతి పత్రాలు లేని ఎరువులు, పురుగు మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించొద్దని వ్యవసాయ శాఖ ప్రత్యేక అధికారి, తాడిపత్రి ఏడీఏ చంగల్రాయుడు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆయన ఏఓ స్వాతితో కలిసి పట్టణంలోని ఫర్టిలైజర్స్, పురుగుమందుల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో ఎరువులు, పురుగు మందుల నిల్వలు, వాటి బిల్లులు, రసీదులు, రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించిన ఆయన కొన్ని మందులకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో లేనట్లు గుర్తించారు. దీంతో ఆయన సంబంధిత మందులకు సంబంధించిన పూర్తి రికార్డులను ఆయా కంపెనీల నుంచి సమర్పించేంత వరకూ విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించారు.

మెలకువలు పాటిస్తే ఆశించిన దిగుబడి


తోటబడి నిర్వహిస్తున్న అధికారులు

పెద్దపప్పూరు: అరటిలో మెలకువలు పాటిస్తే ఆశించిన దిగుబడి సాధించొచ్చని హెచ్‌ఓ ఉమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని ముచ్చుకోటలో వైఎస్సార్ తోటబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు అరటిసాగులో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. దేశంలోనే మేలైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉత్తమ యాజమాన్య పద్ధతుల ధ్రువీకరణ పత్రం పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పండ్లతోటలకు ఎలాంటి చీడపీడలు ఆశించినా తమకు సమాచారం అందిస్తే పంటను పరిశీలించి నివారణ మార్గాలను వివరిస్తామన్నారు. సీడ్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల పరిశీలన


రైల్వే జిమ్‌ను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని రైల్వే జిమ్, యూనియన్ కార్యాలయాలు, రైల్వే ఇన్‌స్టిట్యూట్, కమ్యూనిటీ హాల్ తదితర వాటిని బుధవారం రైల్వే ఉన్నతాధికారులు పరిశీలించారు. సీనియర్ డీపీఓ చౌహాన్, డీఈఎన్ సంజీవరావు తదితరులు రైల్వేలోని పలు కార్యాలయాల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. వారి వెంట స్థానిక రైల్వే అధికారులు ఉన్నారు.

10న అశ్వత్థంలో వేలం

పెద్దపప్పూరు: మండలంలోని అశ్వత్థనారాయణ స్వామి క్షేత్రంలో మాఘమాసం తిరునాల సందర్భంగా టెంకాలయల విక్రయం, తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగుచేసుకును హక్కు కోసం ఈనెల 10న బహిరంగ వేలం జరగనుంది. ఈమేరకు ఈఓ సుబ్రమణ్యం, ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.50 వేలు అడ్వాన్స్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

ఇంటి వద్దే పింఛన్ ఘనత జగనన్నదే


వృద్ధుడికి పింఛన్ సొమ్ము అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్


బూదేడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి

తాడిపత్రిటౌన్: పార్టీలు, కులమతాలకు అతీతంగా ఇంటి వద్దే పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పెంచిన రూ.3 వేల ఫించన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వాతాతలు గత ప్రభుత్వంలో తెల్లవారుజామునే పింఛన్ బుక్కులు తీసుకొని రచ్చకట్ట వద్ద కూర్చుంటే ఇస్తారో ఇవ్వరో అన్న సందేహం ఉండేదన్నారు. జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేగాని పింఛన్లు మంజూరయ్యేవి కావన్నారు. ప్రస్తుతం ఎలాంటి సిఫారసులు, లంచాలకు తావు లేకుండా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. తెల్లవారుతుండగానే వలంటీర్ల ద్వారా అవ్వాతాతలకు అందజేస్తున్నామన్నారు. మంచి చేసిన జగనన్నను గుర్తుపెట్టుకొని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగించుకుందామన్నారు. అనంతరం ఎంపీడీఓ రంగారావు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా దాదాపు 174 మందికి కొత్తగా పింఛన్ల మంజూరయ్యాయన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, ఈఓపీఆర్‌డీ జిలాన్‌బాషా, ఆలూరు రామేశ్వరెడ్డి, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మాట తప్పని నేతగా సీఎం వైఎస్.జగన్ రాష్ట్ర ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుధవారం బుక్కపట్నం వీధిలోని వైఎస్సార్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచిన పెన్షన్ మొత్తాన్ని 260 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో అర్హత ఉన్నా పెన్షన్ల మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీ సభ్యులు ఇబ్బందులు పెట్టడాన్ని స్వయంగా తెలుసుకున్న వైఎస్.జగన్ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న చెప్పాడంటే..చేస్తాడంతే

గుంతకల్లుటౌన్: ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చెప్పారంటే చేస్తారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద వైఎస్సార్ పింఛన్ కానుక పెంపు కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. కమిషనర్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన సీఎం జగన్ అవ్వాతాతలు, వితంతువులు తదితర లబ్ధిదారులకు చెప్పిన మాట ప్రకారం క్రమంగా రూ.3 వేల వరకు పెంచారన్నారు. పింఛన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయమని, దేశంలో 98.5 శాతం హామీలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తూ జనరంజక పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్, ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ కదిరప్ప, ఎంపీడీఓ వెంకటరమణ, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌లను నమ్మిమోసపోవద్దు

బాబూ ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే వైవీఆర్ విజ్ఞప్తి చేశారు. 14 ఏళ్ల సీఎంగా రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన చంద్రబాబు ఇప్పుడేం చేయగలరని ఆయన ప్రశ్నించారు. ఎవరైనా రాజకీయ పార్టీ పెడితే తాను సీఎం కావాలని కోరుకుంటాడని, పవన్‌కళ్యాణ్ మాత్రం ప్యాకేజీల కోసం పక్కవాడు సీఎం కావాలని కోరుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ, జనసేనల మాయల వలలో చిక్కుకుంటే మొదటికే మోసం జరుగుతుందని ఆయన వివరించారు.

పింఛన్‌దారుల కళ్లల్లో ఆనందం

గార్లదిన్నె: నూతన సంవత్సరం రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ మొత్తం పెంచడంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం బూదేడులో నూతన పింఛన్లు, పెరిగిన పింఛన్ సొమ్ము పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు అర్హులను గుర్తించేవారని, వాళ్ల తమ పార్టీ వాళ్లు అయితేనే పింఛన్లు మంజూరు చేసేవారన్నారు. కానీ తమ ప్రభుత్వం అర్హత ఉంటే ఎవరినీ అడుగకుండా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వలంటీర్ల ద్వారా ఇంటి వద్దే పింఛన్ అందిస్తోందన్నారు. గతంలో పింఛన్లు తీసుకోవడం కోసం వృద్ధులు, దివ్యాంగులు ప్రతి నెలా పంచాయితీ కార్యాలయం వద్ద క్యూలో నిలబడి తీసుకోవాల్సి ఉండేదని గుర్తు చేశారు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చాక అవ్వాతాతలతో పాటు దివ్యాంగులకు కష్టం రాకుండా వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. మండలంలో కొత్తగా 174 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, సర్పంచు శివయ్య, ఎంపీపీ వెంకటనారాయణ, ఉప సర్పంచు సరస్వతి, ఎస్సీసెల్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు మిద్దె కుళ్లాయప్ప, మాజీ సర్పంచు రాజశేఖర్, తాతయ్య, ఎంపీడీఓ విజయభాస్కర్, ఓబిలేసు, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

అవ్వతాతలకు జగనన్న అండ..

శింగనమల: వృతాతల కళ్లలో వెలుగులు చూడాలన్నదే జగనన్న ఆశయమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుధవారం శింగనమల ఎంపీడీఓ కార్యాలయంలో నూతన పింఛన్‌దారులకు రూ.3 వేలు పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు జగనన్న పింఛన్‌ను రూ.2వేల నుంచి రూ.3వేల వరకు పెంచుతూ పోతామన్నారు. చెప్పిన విధంగానే పింఛన్‌ను రూ.3 వేలు చేశారన్నారు. దేశంలో ఎంత పెద్ద మొత్తంలో పింఛన్ అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న మాత్రమేనన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, పంచాయతీ సర్పంచ్ నాగమునెమ్మ, వైస్ ఎంపీపీ విజయ, సర్పంచ్‌లు వెంకట్రాముడు, ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నేత మిద్దె కుళ్లాయప్ప, ఎంపీడీఓ నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

నార్పల: పేదల అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. కేసేపల్లిలో బుధవారం లబ్ధిదారులకు పెంచిన రూ.3 వేల పింఛన్ మొత్తాన్ని అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 841 మందికి నూతన పింఛన్లు అందించడంతో పాటు 45,261 మంది లబ్ధిదారులకు రూ.2,750 నుంచి రూ.3,000కు పెంచామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, ఎంపీటీసీ సావిత్రమ్మ, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ నాగలింగారెడ్డి, కో ఆప్షన్ షాబీరా, ఎంపీటీసీ శంకర్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పక్కీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల ఎస్ఐగా చంద్రశేఖర్



శింగనమల: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న విజయభాస్కర్ అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అనంతపురం నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న చంద్రశేఖర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని ఎస్ఐ పేర్కొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ


నిరాశ్రయుడికి దుప్పటి కప్పుతున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: దావత్ ఇస్లామీ ఇండియా, గరీబ్ నవాజ్ రిలీఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు మహమ్మద్ గౌస్ రజా, ఫయాజ్, జాకీర్, ఆసిఫ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


పామిడిలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పామిడి: స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో బుధవారం ఏపీటీఎఫ్–257 క్యాలెండర్, డైరీని ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, డిప్యూటీ తహసీల్దార్ జీ లక్ష్మీనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఏపీటీఎఫ్–257 పనితీరును వారు ప్రశంసించారు. సంఘం మండలాధ్యక్షుడు ఎస్ నూర్‌మహమ్మద్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు బీవీ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం సతీష్‌కుమార్, మండల గౌరవాధ్యక్షుడు కే ఉజ్జీనప్ప, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు పీ మల్లికార్జున, సీ గంగాధర్, వై చక్రపాణి, నాగార్జున, వన్నప్ప, చంద్ర, ఆనంద్‌రెడ్డి, జాకీర్‌హుసేన్, బీ నాగలక్ష్మి, కులశేఖర్, వై కవిత, పద్మావతి, పుష్పలత, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురి బైండోవర్

పుట్లూరు: మండలంలోని మడుగుపల్లి, మడ్డిపల్లి, కడవకల్లు తదితర గ్రామాలకు చెందిన ఐదుగురిని బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. రానున్న ఎన్నికల సందర్భంగా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ముందస్తుగా బైండోవర్ చేస్తున్నామన్నారు.

జూదరుల అరెస్ట్

పుట్లూరు: మండల కేంద్రం సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. వారి నుంచి రూ.1300 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు: తిమ్మంపల్లికి చెందిన కేతిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యుడికి బుధవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో ఆస్పత్రిలో వైద్యం చేయించుకోగా ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.5 లక్షలు మంజూరు చేయించారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశాంతంగా జీవనం సాగించండి

యల్లనూరు: గ్రామాల్లో అనవసర గొడవలకు దిగకుండా ప్రశాంత జీవనం సాగించాలని ఎస్ఐ ధరణీబాబు పేర్కొన్నారు. బుధవారం యల్లనూరు, పాతపల్లి, వెన్నపూసపల్లి, తిమ్మంపల్లి, బుక్కాపురం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బుకింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటే సమాచారం ఇవ్వాలన్నారు.

వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత


వైఎస్సార్ బీమా చెక్కు అందిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని 16వ వార్డు లోని వార్డు సచివాలయం బుధవారం వైఎస్సార్ బీమా లబ్ధిదారునికి బీమా సొమ్ము అందజేశారు. 16వ వార్డులో నివాసముండే సయ్యద్ దాదా ఖలందర్ 4 నెలల క్రితం అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. బుధవారం వైఎస్సార్ బీమా రూ.90 వేల చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్లు నరేష్, వాల్మీకి శివ, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, వార్డు ఇన్‌చార్జ్‌లు వెల్డింగ్ రవూఫ్, హమాలి రామాంజి, అరటి పండ్ల చంద్ర, సునీల్, ప్రసాద్, షఫి పాల్గొన్నారు.

గుత్తి రూరల్: రజాపురంలో వై.రాజేశ్వరి అనే మహిళ మృతి చెందింది. సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామ సచివాలయ కన్వీనర్ మదనకామరాజు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది బుధవారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను రాజేశ్వరికుటుంబసభ్యులకు అందజేశారు. సంక్షేమ సహాయకుడు సూర్యప్రతాప్‌రెడ్డి, వలంటీర్ విష్ణు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశే జగనన్న లక్ష్యం


ప్రజలకు హెల్త్ రిపోర్టులు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: లక్షల ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించి ప్రజలందరి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక తిలక్‌నగర్‌లోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయమన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు వైద్యసేవలను ఉచితంగా పొందొచ్చన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం హెల్త్‌క్యాంప్ వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి మందులతో పాటు హెల్త్ రిపోర్టులను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీ, వీసీ మైమూన్, వార్డు కౌన్సిలర్ కెవి.నాగరత్న, కమిషనర్ మల్లికార్జున, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి, ఆర్‌ఓ నాసిర్‌హుసేన్, మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజినేయులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని 8వ వార్డు సచివాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు విష్ణుమూర్తి, వెంకటరమణారెడ్డి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, 15,16వ వార్డుల కౌన్సిలర్లు అంజల, నరేష్, ఫరూక్, వాల్మీకి శివ, పట్టణ కన్వీనర్ పీరా, ఉపాధ్యక్షులు వాల్మికి శివప్రసాద్, షఫి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'కు స్పందన

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని స్థానిక అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. మున్సిపల్ కమిషనర్ జి.రవి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను కమిషనర్ పరిశీలించారు.

గ్రామస్థాయిలో ముగిసిన క్రీడాపోటీలు


యాడికి మండలం రాయలచెరువులో బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు

యాడికి: రాయలచెరువులోని లయన్స్‌క్లబ్ ఇండోర్ స్టేడియం, ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం గ్రామస్థాయిలో పూర్తయినట్లు ఎంఈఓ కాశెప్ప తెలిపారు. మండలంలోని 16 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న 10 టీంలకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించామన్నారు. గ్రామ స్థాయిలో విజేతలైన జట్లకు మండలస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యంను పెంపొందించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యాడికి సీఐ శంకర్ రెడ్డి, ఎంఈఓ–2 గురుప్రసాద్, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సచివాలయం–2 పరిధిలోని బ్యాడ్మింటన్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పీడీలు రామచంద్రబాబు, లింగరాజు పాల్గొన్నారు.

సజావుగా సామాజిక తనిఖీ ప్రజావేదిక


రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి

యాడికి: మండల కేంద్రంలో బుధవారం ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక(బహిరంగ సభ) కార్యక్రమం సజావుగా జరిగింది. డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, డీవీఈఓ రమణారెడ్డి, ఏపీడీ వెంకటరత్నం హాజరయ్యారు. తొలుత సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలో వెల్లడైన అంశాలను చదివి వినిపించారు. 2022–23లో మండల వ్యాప్తంగా ఉపాధిహామీ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖల ద్వారా రూ.6 కోట్లతో 167 పనులు జరిగాయని, ఇందులో దాదాపు రూ 12,900 దుర్వినియోగమైనట్లు వెల్లడించారు. ఈ మొత్తాన్ని బాధ్యుల నుంచి రికవరీ చేయాలని ఏపీడీ ఆదేశించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంలో నాటిన మొక్కలు 50 శాతం తక్కువగా ఉంటే బిల్లులు మంజూరు చేయకూడదని సూచించారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేవని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఏపీఓ రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, వైఎస్సార్‌సీపీ మండల వైస్ కన్వీనర్ జేసీ నారాయణ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు


అక్షింతలు ఊరేగిస్తున్న గ్రామస్తులు

శింగనమల: మండలంలోని పెరవలి గ్రామంలో బుధవారం అయోధ్య రాముని అక్షింతలను గ్రామస్తులు ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి భజన చేసుకుంటూ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్త రామ్మోహన్, గ్రామస్తులు కృష్ణ, వరదరాజులు, చిన్నలింగన్న, రామచంద్రారెడ్డి, శంకరరెడ్డి, అప్పస్వామి, దామోదర్ పాల్గొన్నారు.

వాహనాలు అతివేగంగా నడిపితే కఠిన చర్యలు

బుక్కరాయసముద్రం: వాహనదారులు వాహనాలను అతివేగంగా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని అనంతపురం తాడిపత్రి రహదారిపై ముసలమ్మ కట్ట వద్ద సీఐ వాహనాల తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ విడుదల


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ గురుప్రసాద్

బుక్కరాయసముద్రం: స్థానిక ఎమ్మార్సీ ప్రాంగణంలో బుధవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ ఏపీ) క్యాలెండర్, డైరీని బుధవారం ఎంఈఓ గురుప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గురుప్రసాద్ మాట్లాడుతూ ఎస్టీయూ నేతలు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సూర్యుడు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి చలపతి, నాయకులు రంగారెడ్డి, ఆది నారాయణ, సుబ్బరాయుడు, రేవతి, లక్ష్మిబాయి, అనిత, సూర్యనారాయణ, చాంద్‌బాషా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, ఎంఈఓ రవినాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు ఎస్టీయూ ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు శంకర్, లాలుసాహెబ్, ఆసిఫ్, బసవరాజు, మాదన్న, వన్నప్ప పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


వీరన్నపల్లిలో కేంద్ర పథకాలను వివరిస్తున్న అధికారులు

పెద్దవడుగూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. బుధవారం పి.వీరన్నపల్లి, పి.కొట్టాలపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఎంఈఓ రాముడు, ఈఓపీఆర్‌డీ నాగేశ్వరశాస్త్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.